@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

FOCUS TELUGU TV అనునిత్యం - ప్రజాపక్షం

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | హైదరాబాద్ | ఆదివారం 29, డిసెంబర్ 2024 | పేజీలు: 04



## శతక్కొట్టిన నితీష్‌కుమార్ రెడ్డి

### మెల్‌బోర్న్ టెస్ట్‌లో రికార్డు శతకం

**మెల్‌బోర్న్, డిసెంబర్28:** తెలుగు కుర్రాడు నితీశ్‌కుమార్ రెడ్డి ఆస్ట్రేలియా పర్యటనలో అదరగొట్టాడు. పేస్ ఆల్‌రౌండర్‌గా జట్టులోకి వచ్చిన అతడు మెల్‌బోర్న్ టెస్టులో జట్టును ఫాల్ ఆన్ గండం నుంచి బయటపడేశాడు. ఈక్రమంలో టెస్టు కెరీర్‌లో 171 బంతుల్లో తొలి శతకం సాధించాడు. ఎనిమిదో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన నితీశ్ తొలి బంతి నుంచి నిలకడైన ఆటతీరును ప్రదర్శించాడు. ప్రత్యర్థి బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. ఆస్ట్రేలియా గడ్డపై 8వ స్థానంలో వచ్చి అత్యధిక పరుగులు చేసిన భారత బ్యాటర్‌గా నిలిచాడు. ఇంతకుముందు స్పిన్ దిగ్గజం అనిల్ కుంబ్లే (87) పేరిట ఈ రికార్డు ఉండేది. ఇప్పుడు దానిని అధిగమించాడు. సుందర్‌తో కలిసి భారత ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించిన నితీశ్ సెంచరీ సమయంలో టెన్షన్ మిగతా 2లో..



## బడుగుల గళం పిజేఆర్

- మాజీ మంత్రి పి.జనార్దన్‌రెడ్డికి సీఎం రేవంత్ నివాళి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 28:

పేద ప్రజలకు అన్ని వేళలా అండగా నిలిచిన వ్యక్తి మాజీ మంత్రి పి.జనార్దన్ రెడ్డి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు. పీజేఆర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి పూలమాల వేసి నివాళులర్పించారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా ఆయన పని చేసిన ఆయన నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాడారని, తెలంగాణ వాదానికి బలమైన గొంతుకగా నిలిచారని సీఎం తెలిపారు. కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం రోజే పిజెఆర్ గుండెపోటుతో హఠాన్మరణం చెందారు.



## సంక్రాంతి పండుగ లోపే.. భూ భారతి!

- నిబంధనల రూపకల్పనలో సీసీఎల్‌ఏ
- పోర్టల్ డ్యాష్‌బోర్డుకు మూడు రకాల ప్రతిపాదనలు
- ధరణిలో 11 మాడ్యూల్స్.. భూభారతిలో ఆరే..
- 11 కాలమ్స్‌తో అందుబాటులోకి పహణీ సీఎం ఆమోదం, గవర్నర్ నోటిఫైతో వెంటనే అమల్లోకి

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 28:

ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్‌ను ప్రభుత్వం సంక్రాంతిలోపే అందుబాటులోకి తేచ్చే అవకాశాలున్నట్టు సమాచారం. భూభారతికి సంబంధించి సీసీఎల్‌ఏ మూడు రకాల ప్రతిపాదనలు రూపొందించింది. ఒకటి.. భూభారతి ప్రధాన శీర్షికగా సీఎం చిత్రం, రాష్ట్ర ప్రభుత్వ లోగోతో కీలక అంశాలన్నీ కనిపించేలా చేయడం.. మరొకటి.. సీఎం, డిప్యూటీ సీఎం చిత్రాలను జోడించి కీలక అంశాలన్నీ తొలి పేజీలో కనిపించేలా చేయడం.. ఇంకొకటి ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సులువుగా తెలుసుకునేలా, ఎక్కువ మంది పరిశీలించే అంశాలన్నీ ఒకే చోట కనిపించేలా చేయడం! ఇలా మొత్తమ్మీద ప్రాథమికంగా మూడు రకాల ప్రతిపాదనలను రూపొందించారు. గతంలో ఉన్న ధరణి పోర్టల్‌లో 33 మిగతా 2లో..



## జనవరి 7న విచారణకు రండి: ఈడి

- ఫార్ములా-ఈ రేసు కేసులో కేటీఆర్‌కు సమన్లు
- 2, 3 తేదీల్లో అర్వింద్, బీఎల్ఎన్ రెడ్డిల విచారణ
- హవాలా, ఫెమా చట్టాల కింద.. విదేశీ కంపెనీకి నిధుల చెల్లింపుపై ప్రశ్నలు
- ముగ్గురి ఫోన్లను ఈడీ సీజ్ చేసే అవకాశం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 28:

ఫార్ములా ఈ కారు రేసు కేసులో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అధికారులు సమన్లు జారీ చేశారు. జనవరి 7న విచారణకు హాజరు కావాలని స్పష్టం చేశారు. ఇదే కేసుకు సంబంధించి నాటి పురపాలక శాఖ ప్రత్యేక కార్యదర్శి అర్వింద్ కుమార్‌ను జనవరి 2న, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్‌రెడ్డిని జనవరి మిగతా 2లో..



## ఎసిబి వలలో సర్వేయర్

- లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

2



## బిసిలపై మొసలి కన్నీరు ఆపండి

- లిక్కర్ కేసు దృష్టి మళ్లించే యత్నం
- ఎమ్మెల్సీ కవితపై మండిపడ్డ ఆది శ్రీనివాస్

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 28:

బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెగ హడావిడి చేస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శలు శారు. బీసీల గురించి ఆమె పోరాడాల్సిన అవసరం ఏముందని అడిగారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడే శక్తి బీసీలకు ఉందని.. బీసీ నాయకత్వంలో సమస్యలను పరిష్కరించుకుంటామని అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీసీలతో అసలు మిగతా 2లో..

## సంక్రాంతి నుంచి రైతు భరోసా

- సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం
- రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా విస్తీర్ణం గుర్తింపు
- రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల

వివరాలు 02లో..



## సాగర్ వద్ద హైడ్రామా!

- ప్రాజెక్టు భద్రతపై దోబూచులాట!
- కేంద్రం ఆదేశంతో డ్యామ్‌ను వీడిన సీఆర్‌పీఎఫ్
- సీఐఎసఎఫను పెట్టాలని కేంద్రం యోచన
- అభ్యంతరం తెలిపిన తెలుగు రాష్ట్రాలు
- కేఆర్ఎంబీ విన్నపంతో మళ్లీ సీఆర్‌పీఎఫ్కు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 28:


కృష్ణా బేసిన్‌లోని తెలుగు రాష్ట్రాల ఉమ్మడి ప్రాజెక్టు నాగార్జునసాగర్ భద్రతపై శనివారం నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ప్రాజెక్టు భద్రత బాధ్యతను శనివారం ఉదయం సీఆర్‌పీఎఫ్ నుంచి టీజీఎస్పీఎఫ్ తీసుకోగా, సాయంత్రానికి సీఆర్‌పీఎఫ్ తిరిగి తమ అధీనంలోకి తీసుకుంది. డ్యామ్ భద్రతకు సీఆర్‌పీఎఫ్ స్థానంలో పారిశ్రామిక భద్రత బలగాల (సీఐఎసఎఫ)ను మోహరించాలని కేంద్రం నిర్ణయించడం, దీనిపై రెండు తెలుగు రాష్ట్రాలు అభ్యంతరం తెలపడమే ఇందుకు కారణమని తెలుస్తోంది. డ్యామ్‌ను వీడాలని సీఆర్‌పీఎఫకు కేంద్రం ఆదేశాలివ్వడంతో.. తెలంగాణ వైపు క్యాంపును సీఆర్‌పీఎఫ్ బలగాలు శనివారం ఉదయం ఖాళీ చేశాయి. దీంతో ఆ స్థానంలో తెలంగాణ స్టేట్ పోలీస్ ఫోర్స్ (ఎస్పీఎఫ్) బలగాలు డ్యామ్‌పై పహారా కాశాయి. అయితే సీఐఎసఎఫ్ అవసరం లేదని తెలుగు రాష్ట్రాలు తేల్చిచెప్పడంతో మళ్లీ సీఆర్‌పీఎఫను వెనక్కి రప్పిస్తూ కేంద్రం ఆదేశాలు వెలువరించింది. మూడు రోజులుగా ఈ పరిణామాలు చోటుచేసుకుంటుండగా.. యంత్రాంగంతోపాటు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (కేఆర్ఎంబీ) ఈ విషయాన్ని గోప్యంగా ఉంచింది. జనవరి 21న కేఆర్ఎంబీ సమావేశం కానుండడం, నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్వహణను పూర్తిగా తమకు అప్పగించాలనే తెలంగాణ డిమాండ్‌పై చర్చ జరగనున్న నేపథ్యంలో తాజా పరిణామం కలకలం రేపింది.

### ఎన్నికల ముంగిట పరిణామాలతో..

వాస్తవానికి ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ అనంతరం శ్రీశైలం ప్రాజెక్టు ఏపీ నిర్వహణలో, నాగార్జునసాగర్ ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్ర నిర్వహణలో కొనసాగు మిగతా 2లో..



# సంక్రాంతిలోపే భూ భారతి!




(మొదటి పేజీ తరువాయి..)

మాడ్యుల్స్ ఉండగా భూభారతిలో వాటిని ఆరుకు కుదించారు. 11 కాలమ్స్‌తో కొత్తగా భూభారతిలో పహణీని పునరుద్ధరించడంతో ఈ వివరాలు కూడా పోర్టల్ ద్వారా తెలుసుకునేలా డిజైన్ చేస్తున్నారు. తొలుత నమూనా అంశాలతో పోర్టల్ డిజైన్‌లు చేస్తున్నారు. ఆపరేషనల్ గైడ్‌లైన్స్ వచ్చాక పూర్తి స్థాయి పోర్టల్‌ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నారు.

ఇందుకోసం రెవెన్యూ శాఖ అధికారులు శరవేగంగా ఏర్పాట్లు చేస్తున్నారు. సీసీఎల్‌ఏ, ఎన్ఐసీ నేతృత్వంలో అధికారులు ప్రతి అంశాన్ని రైతుల కోణంలో పరిశీలించి డిజిటల్ ప్లాట్‌ఫాం ఎలా ఉండాలనేదానిపై కసరత్తు చేస్తున్నారు. తొలి పేజీలో ఏయే అంశాలు కనిపించాలి? ప్రజలకు సులువుగా, యూజర్‌ఫ్రెండ్లీగా ఉండేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేదానిపై సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే మూడు రకాల ప్రతిపాదనలు సీసీఎల్‌ఏ సిద్ధం చేసింది. వీటిని త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డికి పంపనుంది. సీఎం ఆమోదం పొందిన వెంటనే ఆచరణలోకి తీసుకురానున్నారు. గవర్నర్ నోటిఫై చేసిన వెంటనే భూభారతి–2024 అమల్లోకి రానుంది. ఈ ప్రక్రియ అంతా సంక్రాంతి లోపే ముగించేసి అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. భూభారతి చట్టంపై ఇప్పటికే ప్రజల నుంచి సానుకూల స్పందన రావడంపై సీఎం రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. చట్టం అమల్లోనూ లోటుపాట్లు, విమర్శలకు తావులేకుండా ఉండేలా నిబంధనల రూపకల్పన చేయాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. దీంతో సీసీఎల్‌ఏ అధికారులు అంశాల వారీగా మార్గదర్శకాలపై దృష్టిసారించారు. గ్రామ స్థాయి రెవెన్యూ సిబ్బంది జాబ్‌చార్ట్‌తోపాటు, భూభారతి–2024 చట్టం అమలుకు సంబంధించి కీలక అంశాల విషయంలో నిబంధనల రూపకల్పనలో అధికారులు తలమునకలై ఉన్నారు.

జనవరి మొదటి వారంలోపు గవర్నర్ నోటిఫై చేసే అవకాశం ఉందని భావిస్తున్న సీసీఎల్‌ఏ అధికారులు.. ఈలోపు ఆపరేషనల్ గైడ్‌లైన్స్ రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. వారసత్వ బదిలీ కాకుండా మిగిలిన భూలావాదేవీల విషయంలో, సాగులో ఉండి హక్కు పత్రాలు లేని సుమారు 10 లక్షల ఎకరాలకు సంబంధించిన రైతులకు హక్కు పత్రాలు ఎలా ఇవ్వాలి? 1971కి ముందు పాస్‌పుస్తకాలు ఉండి, 2020 ధరణిలో పాస్‌పుస్తకాలు రాని వారికి భూభారతి చట్టంలో పాస్‌పుస్తకాలు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఇలాంటి సమస్యలపై న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా ఉండేలా నిబంధనలు రూపొందించాలని ప్రభుత్వం భావిస్తోంది. లావోని పట్టా, 38–ఈ సర్టిఫికెట్, 13–బి సర్టిఫికేట్, ఓఆర్సీ, సేల్ సర్టిఫికెట్ ద్వారా హక్కులు పొంది ఉన్న వారు ఆర్డీవోకు దరఖాస్తు చేసుకుంటే హక్కుల రికార్డులో మార్పులు చేసి ఇలాంటి వారికి పాస్‌పుస్తకాలు ఇచ్చేలా భూభారతి చట్టంలో అవకాశం కల్పిస్తున్నందున మార్గదర్శకాల్లో స్పష్టత ఇచ్చేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 9.24 లక్షల సాదాబైనామా దరఖాస్తులకు సంబంధించి పాస్‌పుస్తకాలు ఇచ్చే విషయంలో ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేయనున్నట్లు తెలిసింది.

## సంక్రాంతి నుంచి రైతు భరోసా

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 28:

సంక్రాంతి నుంచి రైతు భరోసా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో రైతు భరోసాపై వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం సమీక్ష నిర్వహించారు. రిమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణం గుర్తించటంపై చర్చించారు. సాగు విస్తీర్ణం అంచనా వేయగల కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిపారు. 'సాగు చేసే భూమికే పెట్టుబడి సాయం ఇవ్వడం మా ఉద్దేశం. వ్యవసాయశాఖ అధికారుల వద్ద రైతుల పేర్లు నమోదు జరుగుతోంది. పథకం అమలులో కచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటా వినియోగిస్తాం. గ్రామాలు, సర్వే నెంబర్ల వారీగా సాగు వివరాలు సేకరిస్తాం' అని మంత్రి తెలిపారు. రైతు భరోసా కు సంబంధించి పెట్టుబడి సహాయం సాగులో ఉన్న భూమికి మాత్రమే అందించడం తమ ముఖ్యఉద్దేశ్యమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా పథకాన్ని ఈ సంక్రాంతి నుంచి ఆరంభించే క్రమంలో భాగంగా శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో రీమోట్ సెన్సింగ్ డేటా ఆధారంగా సాగు విస్తీర్ణాన్ని అంచనా వేయగల వివిధ కంపెనీ ప్రతినిధులతో వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సాగు చేసిన భూములను వ్యవసాయ విస్తీర్ణాధికారుల ద్వారా ఎప్పటికప్పుడు రైతు వారి నమోదు చేయడం జరుగుతుందని, దానితో పాటు పథకం అమలులో ఖచ్చితత్వం కోసం ఉపగ్రహ డేటాలో గ్రామాల వారీ సర్వే నెంబర్ల వారీగా సాగులో ఉన్న భూముల విస్తీర్ణం, సాగును అనువు గాని విస్తీర్ణంతో పాటు ప్రస్తుతం ఏ పంట ఎంత విస్తీర్ణంలో సాగైందీ వంటి వివరాలను రైతుభరోసా పథకం అమలుతో పాటు, భవిష్యత్తులో చేపట్టనున్న పంటల భీమా అమలుకు, అలాగే పంటల ఆరోగ్య స్థితి, పంటల ఎదుగుదల, చీడపీడలను ఆరంభములోనే గుర్తించడం, వరదలు, తుఫానుల వల్ల జరిగే పంటనష్టాన్ని అంచనా వేయడంలో నూతన సాంకేతికను అందిపుచ్చుకోవడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. ఈ సందర్భముగా ఈ సమావేశానికి హాజరైన వివిధ కంపెనీల ప్రతినిధుల వారు ఆ దిశగా ఇంతకు ముందు చేపట్టిన ప్రాజెక్ట్ వివరాలతో పాటు, శాంపిల్ గా వారు చేసిన రెండు మండలాల వివరాలను పంటల వారీగా గ్రామాల వారీగా ఈ రోజు వరకు సాగైన వివరాలను, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మంత్రి సమక్షంలో ప్రదర్శించారు. సాగుకు అనువు గాని ప్రాంతాలను డిజిటల్ మ్యాప్స్ ద్వారా చూపించారు. పంటలలో తలెత్తే చీడపీడలను ఆరంభంలో గుర్తించేలా ఆయా కంపెనీలు ఏఐ పరిజ్ఞానంలో తయారు చేసిన మోడల్స్ ను వివరించారు. అనంతరం మంత్రి వారిని పూర్తి వివరాలలో సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ పరంగా ఏర్పాటు చేసిన సాంకేతిక కమిటీ వీటన్నిటిని పరిశీలించి మంత్రి వర్గ ఉపసంఘం నిర్ణయం మేరకు క్యాబినెట్ ఆమోదానికి పంపించడం జరుగుతుందని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు పాటు వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, వివిధ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# 7న విచారణకు రండి

(మొదటి పేజీ తరువాయి..)

3న విచారణకు హాజరు కావాలని ఈడీ అధికారులు సమన్లు జారీ చేశారు. కేటీఆర్ తదితరులపై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసిన వెంటనే ఈ నెల 20న అధికారులు కేటీఆర్‌ను ఏ1గా, అర్వింద కుమార్‌ను ఏ2గా, బిఎల్ఎన్ రెడ్డిని ఏ3గా పేర్కొంటూ మనీ లాండరింగ్, ఫెమా చట్టాల కింద ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్ఫర్మేషన్ రిపోర్టు(ఈసీఐఆర్) నమోదు చేశారు. ఆ తర్వాత పరిణామాల్లో తనపై ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేయడంతో ఈడీ మెల్లిగా ఆధారాల సేకరణ ప్రారంభించింది.

విదేశాలకు డబ్బు బదిలీ చేసిన హిమాయత్‌నగర్‌లోని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంకు అధికారులను ఈడీ అధికారులు ప్రశ్నించారు. ఈ కేసులో ఫిర్యాదు దారుడైన పురపాలక శాఖ కార్యదర్శి దానకిషోర్ ఏసీబీకి ఇచ్చిన ఫిర్యాదు కాపీని, ఆయన ఏసీబీకి ఇచ్చిన వాంగ్మూలాన్ని సేకరించారు. బ్రిటన్‌కు చె ందిన ఫార్ములా ఈ ఆపరేషన్స్(ఎఫ్ఈఓ) సంస్థతో నాటి పురపాలక శాఖ ఒప్పందం చేసుకుంటే హెచ్ఎండీఏ జనరల్ ఖాతా నుంచి డబ్బు ఎందుకు పంపించాల్సి వచ్చింది? విదేశీ కంపెనీతో ఒప్పందాలు జరిగినపుడు తీసుకోవాల్సిన అనుమతులు తీసుకున్నారా? విదేశీ కరెన్సీలో రెండు విడతలుగా రూ.45,71,60,625కోట్లు చెల్లింపు చేసినపుడు రిజర్వ్ బ్యాంక్ అనుమతులు తీసుకున్నారా లేదా అనే కోణంలోనూ ఈడీ అధికారులు వివరాలు సేకరించారు. కేటీఆర్ క్వాష్ పిటిషన్ సందర్భంగా దాఖలు చేసిన కౌంటర్ అఫిడవిట్‌లో... ఫార్ములా ఈ కారు రేసు ప్రాజెక్టు ఒప్పందంలో నిబంధనలు తుంగలో తొక్కారని, కేబినెట్, ఆర్థిక శాఖ, గవర్నర్ అనుమతులు లేకుండా కేటీఆర్ ఆదేశాల మేరకు నిధులను విదేశీ కంపెనీకి చెల్లించారని... ఏసీబీ స్పష్టం చేసింది. వీటికి సంబంధించిన అన్ని పత్రాలను ఇప్పటికే ఈడీ అధికారులు సేకరించి పెట్టుకున్నారు.

### వ్యూహాత్యకంగానే ముందు అర్వింద్ కుమార్ విచారణ

నాటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ చెప్పినట్లే చేశానని ఇప్పటికే తెలంగాణ సీఎస్ శాంతికుమారికి రాతపూర్వకంగాజవాబు ఇచ్చిన అర్వింద్ కుమార్‌ను కేటీఆర్ కన్నా ముందే విచారించడానికి సమన్లు జారీ చేయడం వ్యూహాత్మకమే. కేటీఆర్ చెప్పినట్లు చేసినందుకు తాను చిక్కుల్లో ఇరుక్కున్నానని, తనను బయట పడేయాలని అర్వింద్ కుమార్ ఢిల్లీ నుంచి హైదరాబాద్ వరకు పైరవీలు చేస్తున్న క్రమంలో ఆయన్ను విచారిస్తే కేసు స్వరూపం పూర్తిగా అర్థం చేసుకోవచ్చునని, అన్ని ఆధారాలు సేకరించిన తర్వాత వాటి ఆధారంగా కేటీఆర్‌ను ప్రశ్నించవచ్చని ఈడీ అధికారులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీలోని సరోజినీనగర్ సింగల్ రూంలో జీవితాన్ని ప్రారంభించిన బిహారీ ఐఏఎస్ అర్వింద్ కుమార్ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్ద మొత్తంలో ఆస్తులు సంపాదించారని ఆరోపణలున్నాయి. ఫార్ములా ఈ కారు రేసు సెకండ్ దఫా కార్యక్రమం నుంచి ప్రమోటర్ తప్పుకోవడంతో ఎఫ్ఈవో కంపెనీ ప్రతినిధులు ముందుగా అర్వింద్ కుమార్‌తోనే ఫోన్, ఈ మెయిల్ ద్వారా సంభాషణలు జరిపారు. తెలంగాణ ప్రభుత్వమే ప్రమోటర్ బాధ్యతలు స్వీకరించేలా చూడాలని ఆయన్ని కోరారు. తర్వాత అర్వింద్‌కుమార్ ఈ విషయాన్ని కేటీఆర్‌కు చేరవేశారు. కేటీఆర్ నుంచి గ్రీన్ సిగ్నల్ రావడంతో గత ఏడాది సెప్టెంబర్ 27న ఫార్ములా ఇ రేసుకు సంబంధించి ఫైల్‌ను తయారు చేసి ఆయన దగ్గరకు పంపారు.

సెప్టెంబరు 27న పురపాలక శాఖ నుంచి మంత్రి కేటీఆర్ దగ్గరకు ఫైల్ వెళితే అంతకు రెండు రోజుల ముందే ఎఫ్ఈఓ నుంచి అంటే 25వ తేదీనే 22.7 కోట్ల రూపాయలు చెల్లించాలని కోరుతూ ఇన్‌వాయిస హెచ్ఎండీఏకి అందింది. మరో నాలుగు రోజుల్లో రూ.23 కోట్ల చెల్లింపుల కోసం ఎఫ్ఈఓ నుంచి మరో ఇన్‌వాయిస అందింది. అప్పటికి ఇంకా పురపాలక శాఖకు ఎఫ్ఈఓకు మధ్య ఒప్పందమే జరుగలేదు. ఫోన్‌లోనే ఆదేశాలొచ్చాయి. ఫైల్ కదిలిన తర్వాత కేటీఆర్ నుంచి ఫోన్‌లో వచ్చిన సందేశం ఆధారంగా హెచ్ఎండీఏ నిధుల నుంచి చెల్లింపులు జరిగాయి. ఈ క్రమంలో అరవిందకుమార్, కేటీఆర్, బిఎల్ఎన్ రెడ్డిల ఫోన్ సంభాషణలు, వాట్సాప్ చాట్ లు ఈ కేసులో కీలక ఆధారాలుగా మారాయి. దీంతో వీరి ముగ్గురి ఫోన్లను ఈడీ అధికారులు సీజ్ చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి. మంత్రి కేటీఆర్ చెప్పారని అర్వింద్ కుమార్ ఆదేశిస్తేనే తాను రెండు ఇన్ వాయిసలకు సంబంధించి నిధుల విడుదలకు అనుమతి ఇచ్చానని హెచ్ఎండీఏ చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి ఇప్పటికే అధికారులకు సమాచారం ఇచ్చినట్లు తెలుస్తోంది.

### పక్కా ఆధారాలతోనే కేటీఆర్ విచారణ

అర్వింద్ కుమార్, బిఎల్ఎన్ రెడ్డి విచారణలో చెప్పిన అంశాల ఆధారంగా ఈడీ అధికారులు కేటీఆర్‌ను ప్రశ్నించనున్నారు. ఈడీ అధికారులు అడిగిన ప్రతి ప్రశ్నకు కేటీఆర్ ఆధారాలతో కాదు అని చెప్పాల్సి ఉంటుంది. అందుకే, ఈడీ అధికారులు అటు ఏసీబీ నుంచి ఇటు పురపాలక శాఖ నుంచి రిజర్వ్ బ్యాంకు నుంచి కూడా సమాచారాన్ని సేకరించి పెట్టుకున్నారని తెలుస్తోంది.

## బిసిలపై మొసలి కన్నీరు ఆపండి

(మొదటి పేజీ తరువాయి..)

తుండేవి. దాదాపు తొమ్మిదిన్నరేళ్లపాటు ఇలా కొనసాగాయి. అయితే 2023 నవంబరు 29న తెలంగాణ పోలీసు యంత్రాంగమంతా ఎన్నికల నిర్వహణలో నిమగ్నమైన వేళ.. అర్ధరాత్రి ఏపీ ప్రభుత్వం భారీ పోలీసు బలగంతో సాగర్‌లో ఆ రాష్ట్రం వైపు ఉన్న డ్యామ్ భాగాన్ని ఆక్రమించుకుంది. మరికొన్ని గంటల్లో తెలంగాణలో ఎన్నికలు జరుగునుండగా... జరిగిన ఈ చర్యను తెలుగు రాష్ట్రాల్లోని విపక్ష పార్టీలు తీవ్రంగా తప్పుబట్టాయి. తాము కోరినన్ని నీటిని సాగర్ నుంచి విడుదల చేయనందువల్లే ఈ చర్యకు పాల్పడినట్లు అప్పటి జగన్ ప్రభుత్వం బుకాయించింది. అయితే నీళ్లకోసం ఇండెంట్ సమర్పించకుండా ఇదేం పద్ధతి? అంటూ కృష్ణాబోర్డుతో పాటు కేంద్రం కూడా తప్పుబట్టింది. అనంతరం తెలంగాణలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం 2023 నవంబరు 28కి ముందున్న పరిస్థితిని పునరుద్ధరించాలని కోరింది. దీనిపై కేంద్ర హోంశాఖతోపాటు కేంద్ర జలశక్తి శాఖ వరుసగా సమావేశాలు నిర్వహించాయి. ఈ క్రమంలో సాగర్ డ్యామ్‌ను అటు ఏపీ అధీనంలో, ఇటు తెలంగాణ ఆధీనంలో కాకుండా.. కృష్ణాబోర్డు పాక్షిక నియంత్రణలోకి తీసుకెళ్లారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పనులు మాత్రం తెలంగాణ చూస్తోంది.

### డ్యామ్ నిర్వహణ కోరుతున్న తెలంగాణ..

జాతీయ ఆనకట్టల భద్రత చట్టం(ఎన్‌డీఎసఏ)– 2021లోని సెక్షన్ 16(1ఏ) ప్రకారం నాగార్జునసాగర్ భద్రతకి సంబంధించిన నిఘా, 16(1బీ) ప్రకారం తనిఖీలు, 16(1సీ) ప్రకారం నిర్వహణ, పర్యవేక్షణ వంటి కార్యకలాపాలు తెలంగాణ పరిధిలోకి రావాలని, యావత్ జలాశయం నిర్వహణ, పర్యవేక్షణ, యాజమాన్యానికి సంబంధించిన కార్యకలాపాలన్నింటినీ తమకే అప్పగించాలని తెలంగాణ గుర్తు చేస్తోంది. రానున్న బోర్డు సమావేశంలో ఏపీని ఒప్పించి.. డ్యామ్ నిర్వహణ తమకే అప్పగించాలని కోరాలనుకునే సమయంలో భద్రతకు సంబంధించి తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి. సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ములుగు బెటాలియన్‌కు బయలుదేరిన బలగాలు.. తిరిగి వెనక్కి వచ్చాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాము సాగర్ డ్యామ్ భద్రత నుంచి వైదొలగి వెళ్లిపోయామని సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ షాహీర్ తెలిపారు. కేఆర్ఎంబీ నుంచి సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారులకు లేఖలు అందడంతో వారి ఆదేశానుసారం మళ్లీ విధుల్లోకి చేరామని చెప్పారు.

## శతక్కొట్టిన నితీశ్‌కుమార్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి..)

వాతావరణం నెలకొంది. స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లను భారత్ కోల్పోయింది. చివరి వికెట్‌గా సిరాజ్ మాత్రమే ఉన్నాడు. అప్పుడు నాన్‌స్ట్రైకింగ్ ఎండ్‌లో నితీశ్ 99 పరుగుల మీద ఉండటం.. కమిన్స్, బోలాండ్ కట్టుదిట్టంగా బంతులేయడంతో అభిమానుల్లో ఆందోళన రేగింది. అయితే, సిరాజ్ చక్కటి డిఫెన్స్‌తో ఆడి నితీశ్‌కు స్ట్రైకింగ్ ఇచ్చాడు. బోలాండ్ బౌలింగ్‌లో బౌండరీతో సెంచరీని పూర్తి చేశాడు. దీంతో ప్రేక్షకుల్లో ఉన్న నితీశ్ తండ్రి ముత్యాలరెడ్డిని అభినందిస్తూ ఫ్యాన్స్ సంబరాలు చేసుకున్నారు. నితీశ్‌తోపాటు సుందర్ (50) కూడా కీలక ఇన్నింగ్స్ ఆడాడు. తొమ్మిదో స్థానంలో వచ్చిన అతడు హాఫ్ సెంచరీ సాధించాడు. క్రీజ్‌లో పాతుకుపోయిన సుందర్ 146 బంతుల్లో అర్ధశతకం పూర్తి చేశాడు. అతడి కెరీర్‌లో ఇది నాలుగో హాఫ్ సెంచరీ. సెంచరీ హీరో నితీశ్‌తో కలిసి ఎనిమిదో వికెట్‌కు శతకం (127 పరుగులు) భాగస్వామ్యం నిర్మించాడు. నాథన్ లైయన్ బౌలింగ్‌లో స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి 8వ వికెట్ రూపంలో పెవిలియన్‌కు చేరాడు. నితీశ్ సెంచరీ పూర్తయ్యాక బ్యాడ్‌లైటింగ్ కారణంగా ఆట నిలిచిపోయింది. అప్పటికి భారత్ స్కోరు 358/9. క్రీజ్‌లో నితీశ్ (105?), సిరాజ్ (2) ఉన్నారు. ఇంకా భారత్ 116 పరుగులు వెనకబడి ఉంది. అయితే, వర్షం వచ్చేయడంతో పిచ్‌ను కవర్లతో సిబ్బంది కప్పేశారు. ఎంతకీ తగ్గకపోవడంతో ఆటను నిలిపేస్తున్నట్లు అంపైర్లు ప్రకటించారు. దీంతో మూడో రోజు ఆట ముగిసింది. ఇవాళ భారత్ నాలుగు వికెట్లను కోల్పోయి 193 పరుగులు రాబట్టింది. తొలి ఇన్నింగ్స్‌లో ఆసీస్ 474 పరుగులు చేసిన సంగతి తెలిసిందే.

## సాగర్ వద్ద హైడ్రామా!

(మొదటి పేజీ తరువాయి..)

తుండేవి. దాదాపు తొమ్మిదిన్నరేళ్లపాటు ఇలా కొనసాగాయి. అయితే 2023 నవంబరు 29న తెలంగాణ పోలీసు యంత్రాంగమంతా ఎన్నికల నిర్వహణలో నిమగ్నమైన వేళ.. అర్ధరాత్రి ఏపీ ప్రభుత్వం భారీ పోలీసు బలగంతో సాగర్‌లో ఆ రాష్ట్రం వైపు ఉన్న డ్యామ్ భాగాన్ని ఆక్రమించుకుంది. మరికొన్ని గంటల్లో తెలంగాణలో ఎన్నికలు జరుగునుండగా... జరిగిన ఈ చర్యను తెలుగు రాష్ట్రాల్లోని విపక్ష పార్టీలు తీవ్రంగా తప్పుబట్టాయి. తాము కోరినన్ని నీటిని సాగర్ నుంచి విడుదల చేయనందువల్లే ఈ చర్యకు పాల్పడినట్లు అప్పటి జగన్ ప్రభుత్వం బుకాయించింది. అయితే నీళ్లకోసం ఇండెంట్ సమర్పించకుండా ఇదేం పద్ధతి? అంటూ కృష్ణాబోర్డుతో పాటు కేంద్రం కూడా తప్పుబట్టింది. అనంతరం తెలంగాణలో ఏర్పడిన కొత్త ప్రభుత్వం 2023 నవంబరు 28కి ముందున్న పరిస్థితిని పునరుద్ధరించాలని కోరింది. దీనిపై కేంద్ర హోంశాఖతోపాటు కేంద్ర జలశక్తి శాఖ వరుసగా సమావేశాలు నిర్వహించాయి. ఈ క్రమంలో సాగర్ డ్యామ్‌ను అటు ఏపీ అధీనంలో, ఇటు తెలంగాణ ఆధీనంలో కాకుండా.. కృష్ణాబోర్డు పాక్షిక నియంత్రణలోకి తీసుకెళ్లారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పనులు మాత్రం తెలంగాణ చూస్తోంది.

### డ్యామ్ నిర్వహణ కోరుతున్న తెలంగాణ..

జాతీయ ఆనకట్టల భద్రత చట్టం(ఎన్‌డీఎసఏ)– 2021లోని సెక్షన్ 16(1ఏ) ప్రకారం నాగార్జునసాగర్ భద్రతకి సంబంధించిన నిఘా, 16(1బీ) ప్రకారం తనిఖీలు, 16(1సీ) ప్రకారం నిర్వహణ, పర్యవేక్షణ వంటి కార్యకలాపాలు తెలంగాణ పరిధిలోకి రావాలని, యావత్ జలాశయం నిర్వహణ, పర్యవేక్షణ, యాజమాన్యానికి సంబంధించిన కార్యకలాపాలన్నింటినీ తమకే అప్పగించాలని తెలంగాణ గుర్తు చేస్తోంది. రానున్న బోర్డు సమావేశంలో ఏపీని ఒప్పించి.. డ్యామ్ నిర్వహణ తమకే అప్పగించాలని కోరాలనుకునే సమయంలో భద్రతకు సంబంధించి తాజా పరిణామాలు చోటుచేసుకున్నాయి. సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ములుగు బెటాలియన్‌కు బయలుదేరిన బలగాలు.. తిరిగి వెనక్కి వచ్చాయి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకే తాము సాగర్ డ్యామ్ భద్రత నుంచి వైదొలగి వెళ్లిపోయామని సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ షాహీర్ తెలిపారు. కేఆర్ఎంబీ నుంచి సీఆర్‌పీఎఫ్ ఉన్నతాధికారులకు లేఖలు అందడంతో వారి ఆదేశానుసారం మళ్లీ విధుల్లోకి చేరామని చెప్పారు.

## ఎసిబి వలలో సర్వేయర్

– లంచం తీసుకుంటుండగా పట్టివేత

భద్రాద్రికొత్తగూడెం, డిసెంబర్28–(ఆర్ఎన్ఎ):




ఏసీబీ అధికారులు ఎన్ని దాడులు చేసినా.. ఎంత మంది పట్టుబడుతున్నా.. లంచావతారులు మాత్రం తగ్గడం లేదు. తాజాగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు ఓ సర్వేయర్. దమ్మపేట మండలం గాంధీనగరంలో ఓ వ్యక్తి నుండి మండల సర్వేయర్ మెరుగు వెంకటరత్నం 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఖమ్మంలో నివాసముండే మద్దినేని వెంకట్ కు దమ్మపేట మండలంలో పొలాలు ఉన్నాయి. తన చెల్లెలుకు సంబంధించిన పొలం పాస్ బుక్ కోసం దరఖాస్తు చేసుకోగా, సర్వే పూర్తి చేసిన సర్వేయర్ వెంకటరత్నం రిపోర్ట్ తన దగ్గరే ఉంచుకొని లక్షా యాభై వేలు డిమాండ్ చేశాడు. అంతమొత్తం తమవద్ద లేదని, రూ.50 వేలకు ఒప్పందం చేసుకుని బాధితుడు మద్దినేని వెంకట్ ఏసీబీ ని ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ టీం మండలంలోని గాంధీ నగరంలో మాటువేసి సర్వేయర్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లంచగొండి సర్వేయర్ ను అరెస్టు చేసి వరంగల్ కోర్టుకు తరలించారు. తన రికార్డులన్నీ స్పష్టంగా ఉన్నప్పటికీ నెంబర్లు తేడాలు ఉన్నాయంటూ.. తన మ్యాపులో లేదంటూ నెల రోజులుగా తిప్పుతూ డబ్బులు డిమాండ్ చేశారని బాధితులు పేర్కొన్నారు. రెవెన్యూ పై కనీసం నాలెడ్జి లేని వ్యక్తి ఆరేళ్లుగా సర్వేయర్ గా ఇక్కడ పనిచేస్తున్నాడని, ఎవరు ఏ పని కోసం వచ్చినా సకాలంలో పనులు చేయకుండా విసిగించేవాడని ఫిర్యాదుదారుడు తెలిపాడు. డబ్బులు డిమాండ్ చేస్తూ రైతుల కష్టాన్ని కొల్లగొడుతుండటంతో విసిగిపోయి ఏసీబీ నాశ్రయించానని వెంకట్ తెలిపాడు.


## న్యూ ఇయర్ వేడుకలపై పోలీసుల నజర్

– పబ్బులు, హోటళ్లలో డ్రగ్స్ వినియోగిస్తే సీజ్

– తనిఖీలు నిర్వహించి హెచ్చరించిన పోలీసులు

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)–డిసెంబర్ 28:

హైదరాబాద్,డిసెంబర్28(ఆర్ఎన్ఎ): నూతన సంవత్సర వేడుకల సందర్భంగా నగర పోలీసులు అప్రమత్తం అయ్యారు. పబ్, బార్‌ల, ఈవెంట్ నిర్వహిస్తున్న నిర్వహకులపై నిఘా పెట్టారు. హైదరాబాద్ లోని పబ్బులు, బార్లు, రెస్టారెంట్లు, రిసార్ట్‌లపై నిఘా పెంచారు. న్యూయర్ వేడుకలపై రంగంలోకి దిగిన నార్కొటిక్స్ బ్యూరో పోలీసులు.. స్థానిక పోలీసులు, ఎక్సైజ్ అధికారులతో కలిసి తనఖీ చేశారు. వేడుకల్లో ఎటువంటి డ్రగ్స్ కు వినియోగించకుండ చర్యలు తీసుకోవాలని యజమానులకు ఆదేశించారు. డ్రగ్ ఫ్రీ వేడుకలు నిర్వహిస్తామని వారి నుంచి అండర్‌టేకింగ్ తీసుకున్నారు. బంజారా హిల్స్ పరిధిలోని టాస్, హోయిస్ట్, పార్క్ హయత్, లీలా హైదరాబాద్ స్టార్ హోటల్ అండ్ బార్‌లలో తనిఖీలు చేశారు. ఉప్పల్ పరిధిలోని వేవ్ పబ్, రాజేంద్ర నగర్‌లోని సిలెబర్ టెర్రేస్ కిచెన్‌లో తని ఖీలు చేపట్టారు. ఫిల్మ్ నగర్‌లోని మూన్ ÷న్ పబ్, జూబ్లీహిల్స్ లోని పలు పబ్బులు, బార్లలో తనిఖీలు చేశారు. సరూర్ నగర్ పరిధిలోని అర్బన్ బీట్స్, నైన్ ఓ నైన్, 1634ఈస్ట్ బార్, మోకిల పరిధిలోని రిసార్టులు, బార్లలో తనిఖీలు చేశారు. గచ్చిబౌలి, రాయదుర్గం, నార్సింగి పరిధుల్లోని పబ్బులు బార్లలో పోలీసులు తనిఖీ చేసిన వారి నుంచి అండర్ టేకింగ్ తీసుకున్నారు.పబ్బులలో డ్రగ్స్ దొరుకితే సీజ్ చేయడంతో పాటు లైసెన్సులు రద్దు చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. సమయం ఇచ్చిన ప్రకారమే పబ్‌లు నిర్వహించాలని తెలిపారు. మందు సప్లై కూడా సమయం పాటించాలని సమయానికి మించి మందులు సప్లై చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. న్యూయర్ వేడుకల్లో అపశృతి చోటుచేసుకోకుండా పబ్ నిర్వాహకులు జాగ్రత్తగా నిర్వహించాలని తెలిపారు. ఏమాత్రం అలసట నిర్వహించినా చర్యలు తప్పవని పేర్కొన్నారు. మరోవైపు తెలంగాణ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసన్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో డ్రగ్స్ నిర్ములన లక్ష్యం గా ఎక్సైజ్ పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు పనిచేస్తున్నామన్నారు. నార్కోటిక్ డ్రగ్స్ ను కట్టడి చెయ్యడం లో ఎక్సైజ్ శాఖ బాగా కృషి చేసిందన్నారు. గంజాయి, డ్రగ్స్ ఎక్కువగా వినియోగించే ప్రాంతాలను గుర్తించామన్నారు. పబ్స్ పై ప్రత్యేక బృందాలతో స్పెషల్ ఆపరేషన్ నిర్వహించామని, గంజాయి నిర్మూలనలో భాగంగా ఆపరేషన్ ధూల్ పేట్ నిర్వహించామన్నారు.




## శారద హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)–డిసెంబర్ 28:

పట్టణ కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపం లో శారద హైస్కూల్ 18 సంవత్సరాల క్రితం పదవ పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం జరుపుకుం టున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శారద హైస్కూల్లో చదివి ఎదిగి వచ్చిన తన బిడ్డలను చూసి శారద స్కూల్ యాజమాన్యం వారు సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఈ ఆదివారం జరుపుకునే ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ఏర్పాట్ల గురించి ఒకరినొకరు పలకరించుకుంటూ చిన్ననాటి జ్ఞాపకాలు,ప్రస్తుతం యోగక్షేమాలు కుటుంబ వివరాలు ఆర్థిక స్థితిగతులు, జీవితంలో ఎదురైన పరిస్థితులు ఎదిగిన విజయగాధలు ఇలా ఇలా ఎన్నెన్నో మళ్ళీ 15 సంవత్సరాల పసివాళ్ళుగా మారిపోయి మాట్లాడుకోవాలి. అంతేకాకుండా వారు సహాయం చేయగల స్టేజిలో ఉంటే మన ఎదుగుదలకు బాటలు వేసిన ఈ బడికి బడిలో మనతోపాటు చదువుకొని కాలం కలిసి రాక కష్టాల్లో ఉన్న స్నేహితులకు ఎప్పుడైనా ఏదైనా సహాయం చేయడానికి సిద్ధంగా ఉండాలని విద్యార్థులంతా ఒక అవగాహనకు వచ్చి ఆచరణకు సిద్ధమయ్యారు.

# 31న దావత్‌లు బంద్ చేసుకోండి

- ఆ డబ్బులతో హాస్టళ్లను దత్తత తీసుకోండి
- యువతకు హరీష్ రావు పిలుపు
- మెజ్ ఛార్జీలు ఆపారంటూ సర్కార్‌పై విమర్శలు



హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్28)

యువత ముందుకు వచ్చి హాస్టళ్లను దత్తత తీసుకొని పిల్లలకు సేవ చేయాలని మాజీ మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. పిల్లలకు సేవ చేస్తే భగవంతునికి సేవ చేసినట్టే.. మానవ సేవయే మాధవ సేవ అని పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా నాసరపుర కేంద్రంలోని అర్బన్ రెసిడెన్సియల్ బ్రిడ్జి స్కూల్‌లోని విద్యార్థులకు స్వెట్లర్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. డిసెంబర్ 31 దావత్‌లను బంద్ చేసి.. ఆ డబ్బుతో హాస్టళ్లను దత్తత తీసుకోవాలని రాష్ట్రంలోని యూత్, యువజన సంఘాలకు పిలుపునిచ్చారు. చలికాలంలో హాస్టల్‌లో వేడి నీళ్లు రాక, ప్రభుత్వం దుప్పట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. గత 4 నెలల నుంచి మెస్ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి గ్రీన్ ఛానల్ పెట్టి రాష్ట్రంలో ఒక్క రూపాయి బిల్లు పెండింగ్ లేదని శాసనసభ సాక్షి గా చెప్పారని ప్రస్తావించారు. ఇదేనా గ్రీన్ ఛాలెంజ్ అని ప్రశ్నించారు. జీతం అగొచ్చు కానీ మెస్ బిల్లులు మాత్రం ఆగవు అన్న సీఎం మాట ఏమైందని నిలదీశారు. ముఖ్యమంత్రి మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటల ముఖ్యమంత్రి తప్ప చేతల ముఖ్యమంత్రి కాదని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. రేవంత్ రెడ్డి పరిపాలన మీద పట్టు కోల్పోయారని.. ఈ ప్రభుత్వం ఫెయిల్ అనిపిస్తుందని చెప్పారు. అసెంబ్లీలో చెప్పిన మాటలు అమలు కాకపోవడం దారుణమని విమర్శించారు. ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. మహాలక్ష్మి, తులం బంగారం ఎటు పోయాయని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి మాటలు అధికారులు వినడం లేదా లేక ముఖ్యమంత్రి ఉత్త మాటలు చెప్పానని అధికారులకు చెబుతున్నారా అని సందేహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి అంటే అధికారులకు భయం లేదా విలువ లేదా.. గౌరవం లేదా అని నిలదీశారు. తక్షణమే అన్నిచోట్ల మెస్ చార్జీలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. అన్ని శాఖలు మీ దగ్గర పెట్టుకొని ఎందుకు రివ్యూ చేయడం లేదని నిలదీశారు. ఢిల్లీ పైసలు ఇచ్చినా గల్లీ విడుదల చేయడం లేదని విమర్శించారు. రూ.1300కి పెంచిన మెస్ ఛార్జిలు ఇప్పటికీ అమలు కాలేదని తెలిపారు. అర్బన్ రెసిడెన్షియల్‌లో రూ.1,050 మెస్ ఛార్జిలు మాత్రమే ఇస్తున్నారని పేర్కొన్నారు. 1 నుంచి 7 తరగతి వరకు 1300, ఎనిమిదో తరగతికి రూ.1500 మెస్ ఛార్జిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాస్మోటిక్ ఛార్జిలు ఇంకా 100 రూపాయలు మాత్రమే ఇస్తున్నారని.. వాటిని150 రూపాయలకు పెంచి ఇవ్వాలన్నారు. తల్లిదండ్రులకు దూరంగా రెసిడెన్షియల్ స్కూళ్లలో ఉన్న విద్యార్థులపై ప్రభుత్వం మరింత బాధ్యతగా ఉండాలని హరీశ్‌రావు సూచించారు. సీఎం రేవంత్ రెడ్డి ఏ విషయంలో కూడా మాట నిలుపుకోలేదని హరీశ్‌రావు విమర్శించారు. ఏ విషయంలోనూ చెప్పిన మాటకు క్షేత్రస్థాయిలో పొంతన లేదని అన్నారు. అసెంబ్లీ లో చెప్పినట్లుగా తక్షణమే మెస్ బిల్లులు, కాస్మోటిక్ బిల్లులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## బొకేల బదలు..పుస్తకాలు ఇవ్వండి

### బుక్ఫెయిర్ సందర్శించిన గవర్నర్

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్28

శుభకార్యాలకు వెళ్లినప్పుడు బొకేలకు బదులుగా పుస్తకాలు ఇవ్వాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సూచించారు. శనివారం ఆయన హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను సందర్శించి మాట్లాడారు. 'పుస్తకాల్లో అనంతమైన జ్ఞానం ఉంది. నిరక్షరాస్యుల కోసం ఆడియో బుక్స్ కూడా అందుబాటులోకి వచ్చాయి. పుస్తకాలను నమిలి మింగేయాలనేంత క్షుణ్ణంగా చదవాలి. హైదరాబాద్ బుక్ ఫెయిర్ సంప్రదాయబద్ధంగా పుస్తకాల్ని ప్రమోట్ చేస్తోంది. మానవ నాగరికత వర్ధిల్లినంతకాలం పుస్త కాలు ఉంటాయి. ఈ-బుక్స్ కంటే పుస్తకాల్లోనే మజా ఉంటుంది. రచ యితతో డైరెక్ట్‌గా మాట్లాడుతున్నట్టు ఉంటుంది. విశ్వం గురించి తెలి యాలంటే పుస్తకాలు చదవాల్సిందే. ఈ-పుస్తకాలు చదివితే ఆ ఫీల్ ఉం డదని పలువురు చెబుతున్న మాట. పెద్దలు అందరూ యువతను పుస్తకాల వైపు ప్రోత్సహించాలి' అని గవర్నర్ సూచించారు.

# కొత్త ఏడాదిలో మరింత దూకుడు

- ఆక్రమణలన్నీ రికార్డు చేస్తున్నాం
- చెరువుల పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం
- అక్రమ నిర్మాణాల కూల్చివేతలకు 15 బృందాలు
- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్28(ఆర్ఎన్ఎ)

కొత్త సంవత్సరంలో హైడ్రా మరింత దూకుడు పెంచుతుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ హెచ్చరించారు. కూల్చివేతలు ఆగలేదు.. ఇంకా ఉంటాయని స్పష్టంచేశారు. చెరువుల హద్దులపై గ్రౌండ్ వర్క్ జరుగుతోందని అన్నారు. స్పష్టత రాగానే హైడ్రా యాక్టివ్‌గా ఉంటుందని తెలిపారు. చెరువులను అభివృద్ధి చేస్తూ.. అక్రమ నిర్మాణాలు కూల్చేస్తామని స్పష్టం చేశారు. ఎల్టిఎఫ్ నిర్ధారణ అనంతరం అక్రమ నిర్మాణాలను కూల్చివేస్తామని చెప్పారు. ఇందుకోసం 15 హైడ్రా బృందాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. భాగ్యనగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుందని తేల్చిచెప్పారు. అక్రమ నిర్మాణాలపై ప్రజల్లో అవగాహన కల్పించామని తెలిపారు. హైడ్రాకు త్వరలో ఒక ఎఫ్ఎం ఛానల్‌కు ప్రయత్నిస్తున్నాం. హైడ్రా వల్ల ప్రజల్లో భూములు, ఇల్లు క్రయవిక్రయాలపై అవగాహన పెరుగుతుంది. నగరంలో అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై హైడ్రా కఠినంగానే ఉంటుంది. జూలై తర్వాత అనధికారికంగా, వ్యాపార వాణిజ్య కార్యకలాపాలు నిర్వహించేవాటిపై చర్యలు తప్పవు. వచ్చే ఏడాది నుంచి ప్రతి సోమవారం గ్రీవెన్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. ఎఫ్‌టీఎల్‌లో ఉన్న షెడ్లపై ప్రజలెవరు అద్దెకు తీసుకోవద్దు. ప్రజలు ఇచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరిస్తున్నాం' అని రంగనాథ్ వెల్లడించారు. 2024 జూలై 19వ తేదీన హైడ్రా ఆవిర్భవించిందని అన్నారు. హైడ్రా 5 నెలల పని తీరు, వచ్చే ఏడాది కార్యాచరణను ప్రకటిస్తున్నామని రంగనాధ్ తెలిపారు. శనివారం హైడ్రా కార్యాలయంలో రంగనాథ్ మీడియాతో మాట్లాడారు. 2050 కిలోమీటర్ల పరిధి.. తెలంగాణలో 33 శాతం హైడ్రా పరిధిలోకి వస్తుందని స్పష్టం చేశారు. హైడ్రా ఇప్పటికే 200 ఎకరాల భూమిని కాపాడిందని గుర్తుచేశారు. ఇప్పటివరకు 8 చెరువులు, 12 పార్కులను కాపాడామని అన్నారు. ఈ౹ఒ, బఫర్ జోన్‌లపై ప్రజల్లో అవగాహన పెరిగిందని రంగనాథ్ పేర్కొన్నారు. త్వరలో హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. కొత్తగా 1025 చెరువుల హద్దులను ఏర్పాటు చేస్తున్నామని రంగనాథ్ చెప్పారు. హైదరాబాద్‌లో హైడ్రా సమాచారం చేరవేయడం కోసం ఓ ఈఓ రేడియో ప్రారంభిస్తామని తెలిపారు. జూలై 19వ తేదీకు ముందు తర్వాత అక్రమ కట్టడాలను



శాటిలైట్ ఇమేజ్ ద్వారా గుర్తిస్తున్నామని అన్నారు. అక్రమ నిర్మాణాలు కూల్చివేయడమే హైడ్రా పని కాదని.. 12 చెరువులను పునరుద్ధరణ చేస్తున్నామని చెప్పారు.డీఆర్ఎఫ్‌లో 72 టీమ్స్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. క్షఖీఖీ వరకు డీఆర్ఎఫ్ పని చేస్తుందన్నారు. కొంత మంది హైడ్రాపై అసత్య ప్రచారం చేస్తున్నారు.. దానిని ఖండిస్తున్నామని రంగనాథ్ అన్నారు.'హైడ్రా ఏర్పడి దాదాపు 5 నెలలు దాటింది. ఐదు నెలల అనుభవాలు, వచ్చే ఏడాది రూట్ మ్యాప్ సిద్ధం చేశాం. హెచ్ఎండిఎ వరకు హైడ్రా పరిధి ఉంది. జీహెచ్ఎంసీ చట్టం కింద రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా అధికారులను కేటాయించింది. 200 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించాం. 12 చెరువులు, 8 పార్కులను అన్యాక్రాంతం కాకుండా హైడ్రా కాపాడింది. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌పై ప్రజల్లో అవగాహన పెరిగింది. 1095 చెరువుల్లో వచ్చే ఏడాది ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. సాంకేతిక పరిజ్ఞానం, డాటాతో ఎఫ్‌టీఎల్ నిర్ధారణ చేస్తాం. ఎఫ్‌టీఎల్‌ను పారదర్శకంగా చేయడం మా బాధ్యత. శాటిలైట్ ఇమేజ్‌తో అత్యంత రెజల్యూషన్ ఉన్న డేటా తీసుకుంటున్నాం. 2006 నుంచి 2023 వరకు ఏరియల్ డ్రోన్స్‌తో తీసిన ఫొటోలను కూడా ఎఫ్‌టీఎల్ నిర్ధారణ కోసం తీసుకుంటున్నాం. ఎఫ్‌టీఎల్ మారడానికి గల కారణాలు స్పష్టంగా తెలుస్తుంది. శాస్త్రీయమైన పద్ధతుల్లోనే ఎఫ్‌టీఎల్ నిర్ధారణ జరుగుతుంది. నాలాలపై కిర్లోస్కర్ కంపెనీ చేసిన స్టడీని తీసుకుంటున్నాం. 5800 ఫిర్యాదులు హైడ్రాకు అందాయి. అనధికారిక నిర్మాణాలకు సంబంధించి 27 పురపారక సంఘాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి' అని రంగనాథ్ పేర్కొన్నారు.'27 పురపాలక సంఘాలపై కూడా మాకు అధికారం ఉంది. శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా ఆక్రమణలను గుర్తిస్తున్నాం. భవన నిర్మాణ వ్యర్థాల డంపింగ్‌పై కూడా దృష్టి పెట్టాం. 2025లో జియో ఫెన్సింగ్ సర్వే చేస్తాం. 12 చెరువుల పునరుద్ధరణకు సంబంధించిన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే 72 డీఆర్ఎఫ్ బృందాలు అందుబాటులోకి వస్తాయి. నాగోల్‌లో ఉన్న డీఆర్ఎఫ్ కేంద్రాన్ని బలోపేతం చేస్తాం. త్వరలోనే నగరంలో మరో డాప్లర్ వెదర్ రాడార్ రాబోతుంది. వెదర్ డాటాను విశ్లేషించేందుకు హైడ్రాలో ఒక టీంను ఏర్పాటు చేస్తున్నాం అని అన్నారు.





## ఫార్ములా ఈ-రేసు కేసులో కెటిఆర్‌కు ఇడి నోటీసులు

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్28

ఫార్ములా ఈ-రేసు కేసులో భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 7న విచారణకు రావాలని అందులో పేర్కొన్నారు. సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్‌కు, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డికి కూడా ఈడీ నోటీసులు ఇచ్చింది. జనవరి 2, 3న విచారణకు రావాలని అరవింద్, బీఎల్ఎన్ రెడ్డికి ఇచ్చిన నోటీసుల్లో పేర్కొన్నారు. ఏసీబీ ఎఫ్ఐఆర్ ఆధారంగా పీఎంఎల్ఏ కింద ఈడీ విచారణ చేస్తోంది.



## మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ భేటీ

### 30న ప్రత్యేక సమావేశం ఏర్పాటు

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్28

దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించేందుకు తెలంగాణ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం ఈ నెల 30వ తేదీన జరగనుంది. సోమవారం ఉదయం 10 గంటలకు సభ ప్రారంభం కానుంది. సంతాప దినాల్లో భాగంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు శాసన సభ నివాళులర్పించనుంది. ఉారత మాజీ ప్రధాని, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్(92) గురువారం రాత్రి కన్నుమూశారు. గత కొన్నాళ్లుగా వృద్ధాప్య సంబంధ సమస్యలతో బాధపడుతున్న ఆయన గురువారం రాత్రి స్పృహ కోల్పోవడంతో కుటుంబసభ్యులు దవాఖానకు తరలించారు. దాదాపు గంటన్నర పాటు ఆయనకు చికిత్స అందించేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదని, 9.51 గంటలకు ఆయన తుదిశ్వాస విడిచారని ఎయిమ్స్ ప్రకటించింది. మన్మోహన్ మృతికి సంతాప సూచకంగా కేంద్ర ప్రభుత్వం 7 రోజుల సంతాప దినాలను కూడా ప్రకటించింది.



## తెలంగాణ నేతల సిఫార్సులకు నో

### ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదన్న ఇవో

తిరుమల,నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్28

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతోంది. తెలంగాణ లీడర్ల విజ్ఞప్తి మేరకు సానుకూలంగా స్పందించి వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలు స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ క్రమంలో తెలంగాణ రాజకీయ నాయకుల సిఫారసు లేఖల స్వీకరణపై టీటీడీ ఈవో శ్యామల రావు కుండబద్దలు కొట్టారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరిస్తున్నట్లు జరుగుతోన్న ప్రచారాన్ని ఆయన ఖండించారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను స్వీకరిస్తున్నట్లు వస్తున్న వార్తలు నిజం కాదని తెలిపారు. మీడియాలో అలా ప్రచారం జరుగుతోందని.. కానీ తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని ఈవో శ్యామల రావు వివరణ ఇచ్చారు. ప్రముఖ పుణ్యక్షేత్రం తిరుమలలో తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించకపోవడంపై రాష్ట్రానికి చెందిన ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ టీటీడీ తీరును బహిరంగంగానే తప్పుబట్టారు. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖలు స్వీకరించాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణ లీడర్ల సిఫారసు లేఖలు స్వీకరించేందుకు టీటీడీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని.. వారంలో రెండు రోజులు సిఫారసు లేఖలపై దర్శనానికి అవకాశం కల్పించినట్లు మీడియాలో పెద్ద ఎత్తున కథనాలు వెలువడ్డాయి. దీంతో అప్రమత్తమైన టీటీడీ ఈవో శ్యామల రావు.. తెలంగాణ ప్రజా ప్రతినిధుల సిఫారసు లేఖల స్వీకరణపై క్లారిటీ ఇచ్చారు. తెలంగాణ లీడర్ల లేఖలపై ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేశారు.

## మన్మోహన్‌ను భారతరత్నతో గౌరవించాలి

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వినతి

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్28)

మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను కేంద్ర ప్రభుత్వం భారతరత్నతో గౌరవించాలని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆయన మీడి యాతో మాట్లాడుతూ.. దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టింది మన్మోహన్ సింగ్ అని కొనియాడారు. ఏక మొత్తంలో రైతుల రుణాలు మాఫీ చేసింది ఆయనేనని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేదలకు ఉపాధి కలుగుతుంది అంటే అది.. పారదర్శకతకి సమాచార హక్కు తెచ్చిన ఘనత మన్మోహన్ సింగ్‌కి దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకి మార్గం సుగమం చేసింది ఆయనే.. తెలంగాణతో ఆయనకు ఎంతో అనుబంధం ముడిపడి ఉందని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. మెట్రో రైల్ మొదటి దశ పూర్తి చేసుకున్నాం



అంటే మన్మోహన్ సింగ్ క్రెడిట్ అని కొనియాడారు. హైదరాబాద్‌లో ఐటీ ఖ్యాతి పెంచడం.. తెలంగాణ బిల్లులు విద్యుత్ కేటాయింపులో కూడా మన్మోహన్ సింగ్ సూచనలే ఎక్కువ అని జీవన్ రెడ్డి తెలిపారు. ఆయన సేవలు శాశ్వతంగా గుర్తించుకునేలా ఉన్నాయి.. నెహ్రూ నుండి మన్మోహన్ సింగ్ వరకు ఒక్కొక్కరు ఒక్కో రంగంలో దేశాన్ని అభివృద్ధి చేశారని అన్నారు. మన్మోహన్ సింగ్‌ని గౌరవించడం అంటే.. పీవీని గౌరవించడమేనని తెలిపారు. మన్మోహన్ సింగ్ సేవలు గుర్తించింది పీవీ అని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ గురువారం రాత్రి తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే.. భారత దేశానికి 10 ఏళ్ల పాటు ప్రధానిగా పనిచేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్‌కు వయసు 92 ఏళ్లు. ప్రధాని మోడీ, రాహుల్ గాంధీ, హోంమంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఇతర నేతలు, బంధువులు ఆయనకు నివాళులర్పించారు. కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో మన్మోహన్ సింగ్ కు నివాళులు అర్పించారు. ప్రభుత్వ లాంఛనాలతో సిక్కు సంప్రదాయాలతో అంత్యక్రియలు నిర్వహించారు.

# ఎసిబి వలలో సర్వేయర్

### లంచం తీసుకుంటుండగా పట్టివేత

భద్రాద్రికొత్తగూడెం,నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్28)

ఏసీబీ అధికారులు ఎన్ని దాడులు చేసినా.. ఎంత మంది పట్టుబడుతున్నా.. లంచావతారులు మాత్రం తగ్గడం లేదు. తాజాగా భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో రూ.50 వేలు లంచం తీసుకుంటూ పట్టుబడ్డాడు ఓ సర్వేయర్. దమ్మపేట మండలం గాంధీనగరంలో ఓ వ్యక్తి నుండి మండల సర్వేయర్ మెరుగు వెంకటరత్నం 50 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడ్డాడు. ఖమ్మంలో నివాసముండే మద్దినేని వెం కట్‌కు దమ్మపేట మండలంలో పొలాలు ఉన్నాయి. తన చెల్లెలుకు సంబంధించిన పొలం పాస్ బుక్ కోసం దరఖాస్తు చేసుకోగా, సర్వే పూర్తి చేసిన సర్వేయర్ వెంకటరత్నం రిపోర్ట్ తన దగ్గరే ఉంచుకొని లక్షా యాభై వేలు డిమాండ్ చేశాడు. అంతమొత్తం తమవద్ద లేదని, రూ.50 వేలకు ఒప్పందం చేసుకుని బాధితుడు మద్దినేని వెంకట్ ంఅః ని ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన ంఅః డీఎస్పీ వై. రమేష్ టీం మండలంలోని గాంధీ నగరంలో మాటువేసి సర్వేయర్ లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లంచగొండి సర్వేయర్ ను అరెస్టు చేసి వరంగల్ కోర్టుకు తరలించారు. తన రికార్డులన్నీ స్పష్టంగా ఉన్నప్పటికీ నెంబర్లు తేడాలు ఉన్నాయంటూ.. తన మ్యాపులో లేదంటూ నెల రోజులుగా తిప్పుతూ డబ్బులు డిమాండ్ చేశారని బాధితులు పేర్కొన్నారు. రెవెన్యూ పై కనీసం నాలెడ్జి లేని వ్యక్తి ఆరేళ్లుగా సర్వేయర్ గా ఇక్కడ పనిచేస్తున్నాడని, ఎవరు ఏ పని కోసం వచ్చినా సకాలంలో పనులు చేయకుండా విసిగించేవాడని ఫిర్యాదుదారుడు తెలిపాడు. డబ్బులు డిమాండ్ చేస్తూ రైతుల కష్టాన్ని కొల్లగొడుతుండటంతో విసిగిపోయి ఏసీబీ నాశ్రయించానని వెంకట్ తెలిపాడు.





## నాన్నకు ప్రేమతో..

### హిమాన్షు పాటకు కెటిఆర్ ఫిదా

హైదరాబాద్,నేటి ఫోకస్ న్యూస్ డిసెంబర్28)

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమారుడు హిమాన్షు వివిధ రంగాల్లో తనకు ఉన్న ప్రతిభను ఇప్పటికే చాటుకున్నాడు. అప్పుడప్పుడు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటూ అందరి దృష్టిని ఆకర్షిస్తున్న హిమాన్షు.. గత ఏడాది ఓ ఇంగ్లీష్ సాంగ్ గోల్డెన్ అవర్ ఆలపించి అందర్నీ మెప్పించాడు. తాజాగా తన తండ్రి పట్ల తనకు ఉన్న ప్రేమ, అభిమానాలను చాటుతూ హిమాన్షు రావు ఒక పాటను పాడాడు. నిజానికి కేటీఆర్ బర్త్ డే కానుకగా జూలైలోనే హిమాన్షు ఓ పాటను పాడాడు. యానిమల్ మూవీలోని ' ఓ నాన్న నువ్వు నా ప్రాణం' అనే పాటను రికార్డు చేశాడు. అయితే ఆ పాటను తాజాగా కేటీఆర్ ట్విట్టర్ (ఎక్స్) వేదికగా పంచుకున్నారు. తన బర్త్ డే కానుకగా తన కొడుకు హిమాన్షు రావు ఈ పాటను పాడాడని పేర్కొన్నారు. కానీ అది సంతృప్తికరంగా రాలేదని భావించి విడుదల చేయలేదని చెప్పారు. అయితే ఆ పాటను తాను వారం క్రితం మొదటిసారి విన్నానని, హిమాన్షు గానం, పాటలోని సాహిత్యం అద్భుతంగా ఉందని తెలిపారు.